క్లుప్తంగా

వరి కొయ్యలు కాల్చొద్దు..



మాట్లాడుతున్న ఏడీఏ కరుణశ్రీ

వైరా: రైతులు వరి కొయ్యలను కాల్చడం వల్ల నష్టమే తప్ప లాభం లేదని వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ అన్నారు. బుధవారం మండలంలోని నారపనేని పల్లిలో రైతులు తగలబెడుతున్న వరి కొయ్యలను ఆమె పరిశీలించి మాట్లాడారు. వీటిని కాల్చడం వల్ల కార్బన్ శాతం తగ్గిపోయి కాలుష్యం పెరుగుతుందన్నారు. భూమిలోని తేమ శాతం కూడా తగ్గిపోతుందన్నారు. దీనివల్ల భూమికి పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవులు నశిస్తాయన్నారు. రైతులు కొయ్యలను కాల్చకుండా దున్ని వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మంజుఖాన్, ఏఈఓలు కీర్తి, సైదులు, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గణిత టాలెంట్ పోటీలకు ఎంపిక



జ్యోత్స్నకు బహుమతి ప్రదానం చేస్తున్న దృశ్యం

కల్లూరురూరల్: ఖమ్మంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీల్లో కల్లూరు మండలంలోని చంద్రుపట్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జ్యోత్స్న రెండోస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. దీంతో ఆమెను పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

డబుల్ ఇళ్లను పరిశీలించిన అధికారులు



శిథిలావస్థకు చేరిన ఇంటిని పరిశీలిస్తున్న అధికారులు

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామంలోని శిథిలావస్థకు చేరిన డబుల్ బెడ్రూం ఇళ్లను అసిస్టెంట్ ఇంజనీర్ బి.నాగేశ్వరావు బుధవారం పరిశీలించారు. కాలనీలో కనీస వసతులు కూడా కరువవడంతో లబ్ధిదారులు తహసీల్ ఎదుట ఆందోళన నిర్వహించారు. దీంతో అధికారులు ఇళ్లను పరిశీలించారు.

ఉచిత పశు వైద్య శిబిరం



రైతులకు ప్రోటీన్ మిక్స్ అందజేస్తున్న అధికారులు

వైరా: మండలంలోని బ్రాహ్మణపల్లి, కొస్టాలలో బుధవారం గోపాలమిత్ర పశు వైద్య శిబిరం విజయ వంతంగా నిర్వహించారు. పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్యాధికారి రాకేష్ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. లింగ నిర్ధారణ, కృత్రిమ గర్భధారణ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ లక్ష్మణాచారి, గోపాలమిత్ర కృష్ణయ్య పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

ముదిగొండ: షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరుతూ.. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సునీత ఎలిజబెత్‌కు, రైతువేదిక వద్ద మండల వ్యవసాయాధికారి వేణులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, రైతుసంఘం జిల్లా నాయకుడు వాసిరెడ్డి వరప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

తల్లాడ: మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. బుధవారం తల్లాడ కెఎస్ఎం కళాశాలలో మన్యం స్వరూప అధ్యక్షతన నిర్వహించిన సెమినార్‌లో ఆమె మాట్లాడారు. మోదీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు శీలం ఫకీరమ్మ, జ్యోతి పాల్గొన్నారు.



నిరుపయోగంగా చిన్నమునగాలలోని కంపోస్టు ఎరువు తయారీ కేంద్రం



కొణిజర్లలోని కంపోస్టు షెడ్డు

నిరుపయోగంగా కంపోస్టు షెడ్లు

- అమలుకు నోచుకోని సేంద్రియ ఎరువుల తయారీ
- తడి, పొడి చెత్త సేకరణలో ఇబ్బందులు

కొణిజర్ల: గ్రామాల్లో చెత్త సేకరించి దాని నుంచి తడీ పొడి చెత్త వేరు చేసి సేంద్రియ ఎరువులు తయారు చేసి పంచాయతీలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన కంపోస్టు షెడ్లులు ప్రస్తుతం నిరుపయోగంగా పడి ఉంటున్నాయి. పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో పాటు నిధులు లేమితో సిబ్బంది చెత్త సేకరణ పనులు కూడా చేయడం లేదు. దీంతో గత కొన్ని నెలలుగా కంపోస్టు షెడ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

మండలంలో వివరాలిలా..

కొణిజర్ల మండల పరిధిలో మొత్తం 27 గ్రామ పంచాయతీలు, 53 శివారు గ్రామాలున్నాయి. ప్రతీ జీపీలో.. ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో కంపోస్టు షెడ్లు నిర్మించారు. కొత్తలో పంచాయతీలోని మల్టీ పర్పస్ వర్కర్లచే గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేసి వేరువేరు గదుల్లో ఉంచారు. దీనికి గానూ ఇంటింటికీ రెండు రంగుల ప్లాస్టిక్ బుట్టలు కూడా అందజేశారు. తడి చెత్త నుంచి కంపోస్టు ఎరువు తయారు చేశారు. అయితే గ్రామాల్లో దీనిపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో వారు వేరు చేయకుండానే చెత్తను ట్రాక్టర్‌లో వేస్తున్నారు. దీనికి తోడు ఇటీవల కాలంలో పంచాయతీలకు నిధులు లేకపోవడంతో పలు పంచాయతీల్లో చెత్త ట్రాక్టర్ తిప్పడం లేదు. మేజర్ పంచాయతీలలో సైతం వారానికోసారి చెత్త సేకరిస్తున్నారు. దీంతో సేకరించిన చెత్తను కంపోస్టు షెడ్లులకు తరలించి అక్కడే తగలబెడుతున్నారు. దీని వల్ల పర్యావరణానికి కూడా హాని కలుగుతున్నది.

సేంద్రియ ఎరువుతో మేలు..

తడి చెత్తను విడిగా సేకరించి కంపోస్టు షెడ్లులో ఏర్పాటు చేసి తొట్టిలో ఉంచి సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చు. అయితే గతంలో కొంత మంది సర్పంచ్‌ల ప్రత్యేక శ్రద్ధ చూపి ఎరువు తయారు చేయించారు. ఆ తర్వాత అధికారులు కూడా పర్యవేక్షణ చేయకపోవడం వల్ల పట్టింపు లేకుండా పోయింది. ప్రస్తుతం రైతులు రసాయన ఎరువుల కంటే సేంద్రియ ఎరువులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల సేంద్రియ ఎరువులకు మంచి డిమాండ్ ఉంది. 50 కేజీల బస్తా రూ.650 నుంచి రూ.750 వరకు అమ్మకాలు జరుగుతున్నాయి. అదే గ్రామ పంచాయతీల్లోని కంపోస్టు షెడ్లుల్లో తయారు చేసిన అదే ఎరువు రూ.250 నుంచి రూ.300కే రైతులకు దక్కే అవకాశం ఉంది. దీని వల్ల రైతులకు మేలు కలుగుతుంది, గ్రామపంచాయతీలకు కూడా ఆదాయం లభిస్తుంది.

అవగాహన కల్పిస్తాం..

గతంలో పంచాయతీల్లో సేంద్రియ ఎరువు తయారు చేసిన మాట వాస్తవమే. ప్రస్తుతం పంచాయతీలకు నిధులు లేక చెత్త సేకరణ కష్టతరంగా మారింది. అయినప్పటికీ గ్రామాల్లో తడి, పొడి చెత్త వేరు చేసేందుకు మైక్ ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. మరోసారి సేంద్రియ ఎరువు తయారీకి గ్రామాల్లో అవగాహన కల్పించి.. చెత్త సేకరణ సేంద్రియ ఎరువు తయారీ జరిగేలా చర్యలు తీసుకుంటాం.

– రాజేశ్వరి, ఎంపీఓ, కొణిజర్ల

దళారులను నమ్మి మోసపోవద్దు..



పత్తి తేమశాతాన్ని పరీక్షిస్తున్న దృశ్యం

కారేపల్లి: రైతులు తమ పత్తి పంటను సీసీఐ కేంద్రాల్లోనే విక్రయించాలని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, కార్యదర్శి నరేష్‌కుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ పరిధిలోని కారేపల్లి శ్రీలక్ష్మిప్రియా కోటెక్స్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 870 మంది రైతుల నుంచి 23,804క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశామని తెలిపారు. పత్తి కొనుగోలు ద్వారా రైతులకు రావాల్సిన పూర్తి బకాయిలు డిసెంబర్ 2వ తేదీ వరకు వారి ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.

ఐక్య క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎనోష్‌కుమార్

కల్లూరు: కల్లూరులోని లక్కినేని ఆవరణలో గురువారం జరుగనున్న ఐక్య క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు విజయవంతం చేయాలని ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు పి.ఎనోష్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం కల్లూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ వేడుకలు సాయంత్రం 6 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాఉ, ముఖ్య వాక్యోపదేశకులుగా రాజా ఫెయిత్ మినిస్ట్రీస్ హైదరాబాద్ డైరెక్టర్ పాస్టర్ రారజా హేబెల్ ప్రసంగిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయిలు హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు ధర్నాసి బాలరాజు, దాసరి డేవిడ్‌రాజు, తేళ్ల ఎబినైజర్, దయాకర్, జాన్‌పరంజ్యోతి, మహేష్, సుందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.


సీపీఎం జిల్లా మహాసభలు విజయవంతం చేయండి

సత్తుపల్లిరూరల్: ఈ నెల 18,19వ తేదీల్లో సత్తుపల్లిలో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పిలుపు నిచ్చారు. బుధవారం తాళ్లమడలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతినిధులతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ మహాసభలకు హాజరౌతారని తెలిపారు. జిల్లాలో భవిష్యత్‌లో నిర్వహించే ప్రజా ఉద్యమాలపై చర్చించి కార్యాచరణ రూపొందించబడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, మండల కార్యదర్శి జ్యోతి, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ సభలు..

ఏన్కూరు: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆరో విద్యా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు కోరారు. స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద మహాసభల పోస్టర్లను ఎంఈఓ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 14,15 తేదీల్లో సత్తుపల్లి బాలికోన్నత పాఠశాలలో నిర్వహించే సభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు రామ్‌చంద్, పుల్లయ్య, శ్రీదేవి, పుల్లయ్య, రాఘవారావు, రాధాకృష్ణ, నర్సింహారావు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గణేష్



గణేష్‌బాబు

సత్తుపల్లి: యూత్ కాంగ్రెస్ సత్తుపల్లి మండల అధ్యక్షుడిగా తమ్మిశెట్టి గణేష్‌బాబు ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లాలోనే గణేష్‌బాబు భారీ మెజార్టీతో గెలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకుడు దయానంద్, పట్టణ అధ్యక్షుడు చెన్నారావు, ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌బాబు, నర్సింహారావు, కమల్‌పాషా, నాయకులు అభినందించారు.

పాస్టర్లకు ఉపకార వేతనం ప్రకటించాలి

సత్తుపల్లిటౌన్: క్రిస్మస్ సందర్భంగా రాష్ట్రంలోని పాస్టర్లందరికీ ప్రభుత్వం ఉపకార వేతనం ప్రకటించాలని ఎన్‌సీసీ జాతీయ పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు అలవాల కరుణాకర్ కోరారు. బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్లు, రూ.12వేల వేతనం ఇవ్వాలన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జి.సత్యానందం, జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు జాన్‌మార్క్ పాల్గొన్నారు.

నియామకం..

వైరా: తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ వైరా మండల అధ్యక్షుడిగా వైరాకు చెందిన దొంత నరసింహారావును నియమిస్తూ ఫోరమ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పసుపులేటి నాసారయ్య నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం నరసింహారావు విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు సరైన న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ఎర్రుపాలెం: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఏడీఏ విజయచంద్ర అన్నారు. బుధవారం మండలంలోని మీనవోలు, ఎర్రుపాలెం, పెగళ్లపాడు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈఓలు సింధూర్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల ముందస్తు అరెస్ట్

చింతకాని: అసెంబ్లీ ముట్టడికి హైదరాబాద్ వెళ్తున్న అంగన్‌వాడీ టీచర్లను బుధవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ చేసిన వారిలో మల్లెల బేబీకుమారి, చిత్తలూరి భద్ర, మామిళ్లపల్లి అనూష ఉన్నారు.

ఏ విచారణకైనా సిద్ధం..

– మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మహేష్

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాలిటీలో చేసిందే రూ.60 కోట్ల పనులని.. ఇందులో వందల కోట్ల రూపాయల అవినీతి చేశారనటం విడ్డూరంగా ఉందని.. అవినీతిపై ఏ విచారణకైనా సిద్ధమని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ సవాల్ చేశారు. బుధవారం సత్తుపల్లిలోని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పాలకవర్గం అధికారంలోకి వచ్చినప్పుడు రూ.2.17 కోట్లు మున్సిపల్ జనరల్‌ఫండ్ ఉంటే.. ప్రస్తుతం రూ.7.74 కోట్లు ఉందని.. అవినీతి చేస్తే ఇన్ని నిధులు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. అప్పటి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతో రూ.97 కోట్లు మున్సిపాలిటీకి తెస్తే ప్రభుత్వం మారాక రూ.60కోట్లతో మాత్రమే పనులు జరిగాయని, మిగతా నిధులన్నీ గ్రామీణ ప్రాంతాలకు ప్రస్తుత ప్రభుత్వం మళ్లించిందని పేర్కొన్నారు. సిమెంట్ బల్లలకు సంబంధించి ఒక్క రూపాయి డ్రా చేసినట్లు చూపిస్తే.. బాధ్యత వహిస్తానన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఏ పార్టీ అధికారంలో ఉంటే.. ఆ పార్టీలోకి మారటం అలవాటని.. ఏ పార్టీ అయినా ఎమ్మెల్యే పక్కనే ఉంటూ అభివృద్ధి పనుల్లో ఉంటూ గౌరవం దక్కలేదని అనటం విడ్డూరంగా ఉందన్నారు. తామంతా పదవులు ఇచ్చిన నాయకుడి వెంటనే చివరి వరకు ఉంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు అద్దంకి అనీల్, గుండ్ర రఘు, ఎస్‌కె ఛాంద్‌పాషా, మారుతి సూరిబాబు, ఎస్‌కె అయూబ్‌పాషా, నాయకులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభివృద్ధికి కృషి

మధిర: పాడి పరిశ్రమ, పాడిరైతుల అభివృద్ధికి సంగం డెయిరీ కృషి చేస్తోందని ఆ డెయిరీ జనరల్ మేనేజర్ డాక్టర్ కే.వీ.వి ప్రసాద్ తెలిపారు. మధిరలో గుంటూరు సంగం డెయిరీ ఆధ్వర్యాన నూతన పాలశీతలీకరణ కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాడిరైతులకు గిట్టుబాటు ధరతో పాటు సబ్సిడీపై దాణా, మినరల్ మిక్చర్, పశుగ్రాస విత్తనాలు సరఫరా చేస్తున్నామని తెలిపారు. డెయిరీ బాధ్యులు పాతూరి ఆదినారాయణ, కొత్తపల్లి నాగప్రభు తదితరులు పాల్గొన్నారు.

'బల్క్ మిల్క్ కూలింగ్' యూనిట్ ప్రారంభం

కల్లూరు: కల్లూరు పట్టణంలోని ఎన్ఎస్‌పీలో సంగం డైరీ ఆధ్వర్యంలో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్‌ను బుధవారం సీనియర్ మేనేజర్ పోతూరి ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్లూరు ఎన్ఎస్‌పీలో ఏర్పాటు చేసిన యూనిట్ సామర్థ్యం 5వేల లీటర్లు కాగా.. ప్రస్తుతం రోజు 3వేల లీటర్ల పాలను సేకరించడం జరుగుతుందన్నారు. ఈ యూనిట్ కింద 88 పాల కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ యూనిట్ పరిధిలో పాడి పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు, రైతులకు సబ్సిడీ పై దాణా, ఇతర ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ నాయకులు శ్రీనివాసరావు, ప్లాంట్ ఇన్‌చార్జ్ సురేష్, సూపర్ వైజర్లు నాగప్రసాద్, సత్యనారాయణ, శ్రీహరి, పాడి రైతులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



మధిర: పోటీలను ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ లత

మధిర: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత అన్నారు. బుధవారం 100 పడకల ఆస్పత్రి సమీపంలో మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో గెలుపొంది మధిర మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సహజమని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, కమిషనర్ సంపత్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్, కౌన్సిలర్లు కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సత్తుపల్లి ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో..

సత్తుపల్లిరూరల్: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ స్థాయి సీఎం కప్ క్రీడల పోటీలు స్థానిక ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో బుధవారం సాయంత్రం ముగిశాయి. ఈ పోటీలలో విజేతలకు మండల ప్రత్యేక అధికారి సునీల్‌రెడ్డి, డాక్టర్ మట్టా దయానంద్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఎంఈఓ రాజేశ్వరరావు, చెన్నారావు, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

పినపాక డాన్‌బోస్కో పాఠశాలలో..

తల్లాడ: మండలంలోని పినపాక డాన్‌బోస్కో పాఠశాలలో బుధవారం సీఎం కప్ క్రీడలు ముగిశాయి. మండల స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు ఎంపీడీఓ చంద్రమౌళి చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ కె.శ్రీదేవి, ఏపీఓ కోటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలో బహుమతులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు దయానంద్



కొణిజర్ల: తనికెళ్లలో మహిళా క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ రోజారాణి

ఎర్రుపాలెం జెడ్పీ పాఠశాలలో..

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు బుధవారంతో ముగిశాయి. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీఓ సురేందర్, ఎస్ఐ వెంకటేష్, ఎంఈఓ మురళీమోహన్‌రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి బహుమతులు అందించారు. క్రీడలకు సహకరించిన దాత, కాంగ్రెస్ నాయకుడు యరమల పూర్ణచంద్రారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జీవీఎస్‌రాజు, కాంగ్రెస్ నాయకులు నర్సింహారావు, లక్ష్మణరావు, శ్రీనివాసరెడ్డి, బాబురావు, రాజీవ్‌గాంధీ, పీఈటీలు తదితరులున్నారు.

సీఎం కప్ మహిళా క్రీడలు ప్రారంభం..

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండలస్థాయి మహిళా క్రీడలు బుధవారం ఎంపీడీఓ అయిత రోజారాణి, ఎంఈఓ అబ్రహం ప్రారంభించగా.. పలు గ్రామాలకు చెందిన మహిళలు, బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో, ఎంపీఓ రాజేశ్వరి, పీడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌కు విద్యార్థుల ఎంపిక

రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ బీఆర్‌పురం విద్యార్థులు



రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు, టీచర్‌తో పాఠశాల ఉపాధ్యాయులు

ఏన్కూరు: మండల పరిధిలోని బురదరాఘవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 9,10 తేదీల్లో ఖమ్మం ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ఫేర్‌లో బీఆర్ పురం పాఠశాల విద్యార్థులు, టీచర్ ఏడు బహుమతులు సాధించారు. సీనియర్ విభాగంలో బి.ప్రణయ్, పి.విశాల్, కె.మహిమ, బి.నవదీప్, ఎస్‌కె షాహిద్‌పాషా, ఎస్‌కే జావీద్ ప్రదర్శించిన ఆరు నమూనాలకు ప్రథక బహుమతులు సాధించగా.. టీచర్ సాగి సుజాత ప్రదర్శించిన టీఎల్ఎం ఇన్‌స్పైర్ ప్రదర్శనకు టీచర్ ఎగ్జిబిట్ విభాగంలో ప్రథమ బహుమతి లభించింది. దీంతో విద్యార్థులను, టీచర్‌ను.. ఎంపీడీఓ సకినాల రమేష్, ఎస్ఐ రఫీ, ఎంఈఓ శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ హేమలత అభినందించారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌కు కొణిజర్ల విద్యార్థి..

కొణిజర్ల: మండలంలోని కొణిజర్ల జెడ్పీ పాఠశాలకు చెందిన ఎస్‌కే అమీర్ హుస్సేన్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు హనుమా పర్యవేక్షణలో రూపొందించిన ప్రాజెక్ట్ స్కూల్ బస్ ఫ్రంట్ చిల్డ్రన్స్ డిటెక్ట్ రాష్ట్ర రోడ్డు కమ్యూనికేషన్ విభాగంలో మొదటి బహుమతి లభించడంతో పాటు రాష్ట్ర స్థాయికి ఎంపియ్యాడు. దీంతో వారిని పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఈఓ డి.అబ్రహం, హెచ్ఎం ఎం.శాంతకుమారి అభినందించారు.

బాలభారతి విద్యాలయం విద్యార్థులు..

తల్లాడ: జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో తల్లాడ బాలభారతి విద్యాలయం విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. మొత్తం 119 ప్రాజెక్ట్‌లకు గానూ.. 12మాత్రమే రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. వాటిలో రెండు ప్రాజెక్టులు బాలభారతి విద్యాలయం విద్యార్థులు టి.అజయ్, సాలిడ్ ఫెర్టిలైజర్స్ స్ప్రేయర్, పి.మనోజ్, లిక్విడ్ ఫెర్టిలైజర్స్‌లో తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. దీంతో విద్యార్థులను ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్, కేఎస్ఎం విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ రామారావు, ఏఓ శశాకంక్ అభినందించారు.

జర్నలిస్టులపై దాడి సరికాదు

వైరా: హైదరాబాద్‌లో సినీ నటుడు మోహన్‌బాబు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులపై దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం వైరాలో మీడియా ప్రతినిధులు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా మోహన్‌బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రాజారావు, శ్రీనివాసరావు, కృష్ణార్జునరావు, ప్రేమ్‌చంద్, శ్రీకాంత్, అతావుల్లా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: మండల కేంద్రలోని తహసీల్ ఎదుట జర్నలిస్టులు ధర్నా నిర్వహించి తహసీల్దార్ వనజకు వినతిపత్రం అందించారు. ఈ దాడిని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, యూత్ కాంగ్రెస్ నాయుకులు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుడిపల్లి నారాయణ, శ్రీనివాసరావు, ముస్తఫా, చలపతి గౌడ్, విజయ్, మెహరాజ్, ప్రసాద్, ఇశ్రాయేలు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: జర్నలిస్టుపై దాడి సరికాదని జర్నలిస్టు మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యరమల శ్రీనివాసరెడ్డి, తోట సాంబశివరావు, కోనా రమేష్‌లు, బీఆర్ఎస్, టీడీపీ, సీపీఎం మండలాధ్యక్షులు పంబి సాంబశివరావు, దోమందుల సాంబశివరావు, మద్దాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌ను కలిసిన ఎమ్మెల్యే రాగమయి



మహేష్‌గౌడ్‌తో ఎమ్మెల్యే

సత్తుపల్లి: హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు రెండురోజుల పాటు నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి హాజరయ్యారు. అదే విధంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి

చింతకాని: పాక్షిక పక్షవాతం, శారీరక అంగవైకల్యం కలిగిన పిల్లల కోసం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలని ఫిజియోథెరపిస్ట్ వల్లూరి వసంత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో.. మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రత్యేక అవసరాలు కల్గిన దివ్యాంగులకు వైద్యసేవలు అందించి మాట్లాడారు.

వృద్ధులకు రగ్గులు పంపిణీ

కల్లూరురూరల్: అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని కొర్లగూడెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిరుపేద వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. మానవ హక్కుల సంఘం కల్లూరు మండల శాఖ అధ్యక్షుడు పామర్తి సిద్ధు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ మణి, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతమల్ల వెంకటేశ్వరరావు, కన్వీనర్ కువారపు విజయరావ్ హాజరయ్యారు.

తాగునీటి బోరు ప్రారంభం

బోనకల్: మండలంలోని పెద్దబీరువల్లి గ్రామంలో చర్చిలో గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.80 వేలతో తాగునీటి బోరును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎర్నెస్ట్‌పాల్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 1,525బోర్లు వేశామని తెలిపారు.

కురుమల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టాలి

కొణిజర్ల: కురుమల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిన్నం మల్లేశం, పగడాల మధు అన్నారు. బుధవారం కొణిజర్లలో బండారు రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. హైదరాబాద్ కోకా పేట్‌లో నిర్మించిన దొడ్డి కొమరయ్య కురుమల ఆత్మ గౌరవ భవనం ఈ నెల 14న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగుతుందని ఆ కార్యక్రమానికి కురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సాంబయ్య, రాంబాబు, పుల్లయ్య, ఎల్లిబాబు, రామలక్ష్మణుడు, వెంకన్న, నాగేశ్వరరావు, కృష్ణయ్య, యల్లయ్య పాల్గొన్నారు.